


మైక్రోసాఫ్ట్ ఇంజినీర్ సాక్షివర్మను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, అధ్యాపకులు

## వర్క్‌షాపులు, కంపెనీల సాయంతో ఉపాధికి దోహదం

మేడ్చల్, అక్టోబర్ 7: వర్క్‌షాపులు, కంపెనీలు, విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విద్యార్థుల ఉపాధికి దోహదం చేస్తుందని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మ గూడలోని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ అన్నారు. 'కోడింగ్ నింజాస్' సహకారంతో 'ఫ్రెష్‌మెన్ ఇండక్షన్' అనే అంశంపై శనివారం ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ కళాశాలకు అనుబంధంగా ఉన్న ఐఐసీ (ఇండస్ట్రి-ఇనిస్టిట్యూషన్ ఇండక్షన్ సెల్) ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వర్క్‌షాపులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మైక్రోసాఫ్ట్ ఇంజినీర్ సాక్షి శర్మ మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో వచ్చిన నూతన ఆవిష్కరణలు, వాటి అనువర్తనాలను వివరించారు. వర్క్‌షాపులో బీటెక్ కంప్యూటర్ సైన్స్‌కు చెందిన విద్యార్థులు 300 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐఐసీ డీన్ నర్సింహారెడ్డి, ఐఈఏసీ డీన్ డాక్టర్ రాజేశ్వరన్ పాల్గొన్నారు.




ఐఎస్‌ఓ పత్రాన్ని అందిస్తున్న హిమ్స్ ఇంటర్నేషనల్ సీఈఓ ఆలపాటి శివయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్

## సిటీ కాలేజీకి అత్యుత్తమ పురస్కారం

చార్మినార్, అక్టోబర్ 7: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌలిక ప్రతిభను వెలికి తీస్తూ జీవిత ఉన్నతి కోసం పాటుపడుతున్న సిటీ కాలేజీకి అత్యున్నత పురస్కారం లభించినట్లు సిటి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ తెలిపారు. శనివారం సిటీ కాలేజీలోని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో సిటీ కాలేజీకి ఐఎస్‌ఓ 2001 : 2018 గుర్తింపు అవార్డును హిమ్స్ ఇంటర్‌నేషనల్ సంస్థ సీఈఓ ఆలపాటి శివయ్య అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాల భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలకు ఐఎస్‌ఓ అవార్డు రావడం చాల అరుదు. సిటీ కాలేజీలో కొనసాగుతున్న పలు విధాల నైపుణ్య శిక్షణలతో పాటు విద్యార్థుల అభ్యున్నతి కోసం కావలసిన మౌలిక స్థితిగతులను అందిస్తున్నందుకు ఈ అవార్డును ప్రకటించారని తెలిపారు. అనంతరం ఆలపాటి శివయ్య మాట్లాడుతూ గతంలో సిటీ కాలేజీకి 9001 : 2015 ప్రమాణాల ప్రకారం ఐఎస్‌ఓ గుర్తింపు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం, అంతర్జాతీయ స్థాయిలో కాలేజీ ప్రతిభను గుర్తిస్తూ కొత్తగా పొందుపర్చిన ప్రమాణాలను, వివిధ విభాగాల ద్వార కళశాల అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశామని తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తిస్తూ మరింత మెరుగైన బోధన అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అవార్డు పొందడంలో తమ సేవ కార్యక్రమాలను అందిస్తున్న అధ్యాపక సభ్యులకు, కార్యాలయ సిబ్బందికి ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాల భాస్కర్ ధన్యవాదాలు తెలిపాయజేశారు.

## అనాథ గృహ విద్యార్థుల అద్భుత ఫలితాలు

### ఆరుగురు అనాథ విద్యార్థులు కానిస్టేబుల్స్‌గా ఎన్నిక

ఆర్కేపురం, అక్టోబర్ 7: తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు 2022 నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షల ఫైనల్ ఫలితాల్లో ఎల్బీనగర్ చిత్ర లే అవుట్ కాలనీలోని అనాథ గృహ విద్యార్థులు ఆరుగురు (పి.ప్రశాంత్, యం.శివలింగం, పి.హరీష్, జి.సాయినాథ్, యం.నిరంజన్) కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ మాట్లాడుతూ అమ్మా, నాన్నలు లేక కడు పేదరికం నుంచి వచ్చిన ఈ విద్యార్థులకు గృహంలో భోజనం, వసతి కల్పించి, ఇంటర్ డిగ్రీ కోర్సుల్లో ఉచితంగా సీట్లు ఇప్పించడంతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. వందలాది మంది దాతల సహకారంతో ఉద్యోగాలు సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.





# దాండియా ఆఫ్ విల్లా మేరీ

సోమాజిగూడలోని విల్లా మేరి డిగ్రీ కళాశాల విద్యార్థులు దాండియా నృత్యాలతో శనివారం అదరగొట్టారు. కామర్స్ విభాగం ఆధ్వర్యంలో మినీ నవరాత్రి వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను కళాశాల వ్యవస్థాపకురాలు, డైరెక్టర్, కరస్పాండెంట్ డాక్టర్ ఫిలోమినా, కార్యదర్శి చిన్నమ్మ, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రేవతీదేవీతో కలిసి ప్రారంభించారు. దాండియా నృత్యాలతో పాటు సంగీతం, స్టాండప్ కామెడీ ప్రధానంగా ఆకట్టుకున్నాయి. వందలాది మంది విద్యార్థులు లయబద్ధంగా వస్తున్న సంగీతానికి అనుగుణంగా కోలలు చేబూని వీక్షకులు అచ్చెరువొందేలా దాండియా నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. - ఖైరతాబాద్, అక్టోబర్ 7;

## సృజనాత్మకతను పెంచడానికే యంగ్ ప్రెన్యూర్-23




పోటీలలో అగ్ర స్థానంలో నిల్చి ధ్రువ పత్రాలు అందుకున్న పెట్ ఎక్స్‌పర్ట్ బృందం

సిటీబ్యూరో, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ)/రామంతాపూర్: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి యంగ్ ప్రెన్యూర్-2023 పేరుతో ఇంటర్ స్కూల్ పోటీలు నిర్వహించినట్లు రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి అన్నారు. పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిధిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎవరి ఆలోచన అయినా చిన్నది లేదా పెద్దది కాదన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తిని కలిగి ఉన్న ప్రామాణికత, అభిరుచితో విద్యార్థులు రూపొందించిన అసాధారణ ఆలోచనలను ఆమె అభినందించారు. న్యాయ నిర్ణేత ప్యానల్ సభ్యుడు శ్రీఫణి కొండేపూడి మాట్లాడుతూ, విద్యార్థుల విశేషమైన అభిరుచి, చైతన్యం, అంకితభావాన్ని ప్రశంసించారు. అపజయాన్ని విజయానికి సోపానంగా స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో పెట్ ఎక్స్‌పెర్ట్ బృందం అగ్ర స్థానాన్ని పొందింది. చివరి రౌండ్‌లో 7 బృందాలు వినూత్న ఆలోచనలను ప్రదర్శించాయి. హెచ్‌పీఎస్ రామంతాపూర్‌కు చెందిన అవిన్య బృందం వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడానికి బోకాషి కంపోస్ట్ పద్ధతిని ప్రతిపాదించింది. ఆంత్రప్రెన్యూర్ ప్రోగ్రామ్ చైర్మన్ జై రెడ్డి, కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు ప్రవీణ్ తైలం, అశ్విన్‌రావుతో పాటు నగరంలోని పలు పాఠశాలల నుంచి 10, 11, 12వ తరగతుల విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై తమ స్టార్టప్ కాన్సెప్టలను ప్రదర్శించారు.

## బయో డైవర్సిటీ బోర్డుకు నాగయ్య



కె.నాగయ్య

సిటీబ్యూరో, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో చీఫ్ సైంటిస్టుగా సేవలందిస్తున్న డా.కె.నాగయ్య జాతీయ బయో డైవర్సిటీ అథారిటీ నిపుణుల కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు. కెమిస్ట్రీ, సహజ ఉత్పత్తులపై ఆయన 115 పరిశోధన పత్రాలను పూర్తి చేయగా, దైనందిక జీవనానికి అవసరమైన రసాయన శాస్త్రం పాఠ్యాంశాల రూపకల్పన, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రయోజనాలను సులభతరం చేసే అంశాలపై ఆయన కృషి చేశారు. దీంతో పాటు వేప, సీతాఫలం వంటి చెట్లలో ఉన్న ఔషధ గుణాలు, ఎరువుల తయారీపై చేసి ఆయన పరిశోధనలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ నిపుణుల కమిటీ సభ్యుడిగా ఏబీఎస్ అంశంపై ఆయన సేవలు అందించనున్నారు.

## యువ లాయర్లకు ఉచిత శిక్షణ ఉపయోగకరం

### ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్ రావు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్ రావు

నేరేడ్‌మెట్, ఆక్టోబర్ 7: నిరంతర సాధకులుగా యువ న్యాయవాదులు వారి సేవలందించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్ రావు సూచించారు. నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీలోని నిమ్మగడ్డ సత్యవతి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం యువ న్యాయవాదులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు బీఆర్ మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత శిక్షణ తరగతులు యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ తరగతులు అన్ని జిల్లాలతో పాటు మండల స్థాయి యువ న్యాయవాదులకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యక్తిగత పట్టింపులతో కక్షిదారులు న్యాయానికి దూరం కాకుండా న్యాయవాదులు వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. భాష పట్ల శ్రద్ధ వహించడం యువ న్యాయవాదులకు వృత్తిలో ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు న్యాయమూర్తి ఆర్.రఘునాథ రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ డి.కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ కె.పూజ, తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.సునీల్ గౌడ్, మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రామ చంద్రారెడ్డి, ఐఎల్‌పీఏ అధ్యక్షుడు పొన్నమ్ దేవరాజు గౌడ్, ఐఎల్‌పీఏ జనరల్ సెక్రటరి ఎన్.జె.శ్యాంసన్, గంగేయుడు, సురేష్, సందీప్ గౌడ్, గుర్జిత్ సింగ్, బాలాజీ, రాములు, క్రిష్ణయ్య, తిరుపతి రెడ్డి, గిరి, జూనియర్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.


**ST.PIOUS X P.G AND MBA COLLEGE FOR WOMEN**
**Managed by Congregation of Catechist Sisters of St.Ann**
**( Affiliated to Osmania University ) Re-accredited with 'A+' Grade by NAAC**
Snehapuri Colony, Near Habsiguda, Nacharam Road, Hyderabad- 500076
**Ph. No. 7680924460, 7093324460, 9849725030**
Web site : stpiouscollege.org Email :stpiouscollege@yahoo.co.in

**ADMISSION NOTIFICATION - 2023-2024**
**Under Category 'B' Seats (Management Quota)**
Applications are invited for MBA / M.Sc.Courses under 'B' Category (Management Quota)

| | | | |
|---|---|---|---|
| MBA | 36 | M.Sc. (Organic Chemistry) | 06 |
| M.Sc. (Microbiology) | 06 | M.Sc. (Mathematics with Computer Science ) | 08 |
| M.Sc. (Biochemistry) | 06 | M.Sc. Data Science | 08 |

- Application forms can be had from college office on all working days.
- ICET / OU CPGET not qualified candidates also can apply.

Sd/- **Secretary**



**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

**NIT No.** 34/EE/GHMC/DIV-21/2023-24 (ఐటం నెం. 01 నుండి 17), తేది: 06-10-2023. **పని పేరు:** సివిల్ పనులు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో): 382.45. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** 07-10-2023న సా|| 4.00 గం./10-10-2023న సా|| 4.00 గం. **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం.:** శ్రీమతి C. శ్రీకంటి, EE, డివిజన్-21, ఫోన్ నెం. 040-23033163.

సం/- **ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,**
DIPR RO.No. 7975-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023 **చందానగర్ డివిజన్-21, SLP జోన్ : GHMC.**



**కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్.**

NIT నెం. టెండరు ప్రకటన నెం. **18/CE/QQSUDA/2023-24** (2వ పిలుపు), **తేది: 07-10-2023. పని పేరు:** 1) సిటీ కాలేజీ వద్ద కులీ కుతుబ్‌షా స్టేడియంలో ప్రస్తుతమున్న గదులు, కారిడార్లు, టాయిలెట్ బ్లాక్‌లు, సీటింగ్ గ్యాలరీ పునరుద్ధరించుట. **మొత్తం (రూ. లక్షలలో): 230.00. పని పేరు:** 2) ధూల్‌పేట స్టేడియం మోహన్‌దాస్ మఠ్ వద్ద, QQS మినీ స్టేడియంలో స్టేడియం (ఇండోర్) యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రస్తుతమున్న ఇంటర్నల్ రూమ్‌లు, కారిడార్లు, టాయిలెట్ బ్లాక్‌లు, మెట్లు మరియు శ్లాబ్, సీటింగ్ గ్యాలరీ మరియు వాక్ వే పునరుద్ధరించుట. **మొత్తం (రూ. లక్షలలో): 52.00. మొత్తం: 282.00. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం: 10-10-2023న మ|| 03.30 గం., డౌన్‌లోడ్ ముగింపు: 26-10-2023న సా|| 04.00 గం. బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 26-10-2023న సా|| 04.30 గం. బిడ్ తెరచుట: 26-10-2023న సా|| 04.45 గం. **అధికారి పేరు, చిరునామా, సెల్ నెం.:** శ్రీ G.గురువీర, చీఫ్ ఇంజినీర్, QQSUDA, దారుల్‌షిఫా, హైదరాబాద్, 9989488572. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ **https://eprocurement.telangana.gov.in**లో చూడవచ్చును.

DIPR RO.No. 7990-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023 సం/- **చీఫ్ ఇంజినీర్, QQSUDA.**